మా బాధ మేం
పడాల్సిందేనా
నోటి మాటకు కట్టుబడి
మోసపోయాం
ఉపాధి లేక అప్పులపాలు
ఎన్ఎఒబి నిర్వాసితుల
రోదన

# పదేళ్లయినా పట్టించుకోరా?

నేవల్ కోసం పేదల భూములు తీసుకున్నారు.. పేదలందరికీ పునరావాసం, పరిహారం పకడ్బందీగా పంచుతామన్నారు.. అన్ని సౌకర్యాలతో మోడల్ కాలనీ అనీ, వందల సంఖ్యలో ఉద్యోగాలిస్తామనీ ప్రగల్భాలు పలికారు.. అధికారుల మాటలు నమ్మి వారంతా జీవనాధారాన్నీ కోల్పోయారు.. తట్ట, బుట్ట చేతబట్టుకొని వేరే ప్రాంతాలకు వెళ్లారు.. పదేళ్లయినా పరిహారం కోసం పడిగాపులు కాస్తూనే ఉన్నారు. నేటికీ చేతిలో చిల్లి గవ్వలేక పస్తులతో కాలం గడుపుతున్నారు.. చివరికి అప్పుల కోసం దేబిరిస్తున్న నేవల్ ఆల్టర్ నేటివ్ ఆపరేషన్ బేస్ (ఎన్ఎఒబి) ప్రాజెక్టు నిర్వాసితుల దీనస్థితిపై ప్రత్యేక కథనం..


## ఇంతన్నాయమా?



భూమీనేదు. రుత్తీ (చేపల వేట) నేదు. కూడు, గుడ్డకు నోటుండేది కాదు. ఏటికెలితే సేపలు తెచ్చుకొని దినందీర్చుకొనేవాళ్లం. చేపలు, పుల్లలు, చీపుర్లు, సున్నం ఒకటేటి? అన్ని పనులుండేవి. ఇపుడే ఆధారమూ లేదు. కూలీనాలీ చేసుకొని బతుకుతున్నాం. పనుల్లేక ఆర్ కార్డులు తనఖా పెడుతున్నాం. గంప మహిళలకు ప్యాకేజన్నారు. ఇవ్వలేదు. కోటా గింజలు సమయానికివ్వకపోతే పస్తులున్న రోజులున్నాయి. ఇంతన్నాయమా? పదేళ్లయినా పేకీజీ ఇవ్వరా?

**– వాడ్రి సూర్యలక్ష్మి, ఎన్ఎఒబి కాలనీ**

## మేమెలా బతకాలి



గ్రామాల్లో జీవనాధారం పోబట్టే కంపెనీల్లో ఉపాధి కల్పించాలంటున్నాం. బతకడానికున్న అన్ని అవకాశాలన్నీ పోగొట్టుకున్న తర్వాత ఉపాధి కల్పించలేమంటే మేమెలా బతకాలి. మా గ్రామాల్లో మేమున్నప్పుడు ఏ కంపెనీల వైపు మేము చూడలేదు. అప్పటి కలెక్టర్ గ్రామాల్లో కంటే మెరుగైన జీవితాల్నిస్తామంటే మేమిక్కడ కొచ్చాం. ఇళ్లు గడవక అప్పుల పాలవుతున్నాం. ఇంటిముందున్న మునగచెట్లే మాకిప్పుడు సాయంగా ఉన్నాయి. మునగకాడలమ్మితే వారానికొచ్చే రెండు, మూడొందలతో ఇంట్లో కూరఖర్చులు దాటించుకుంటున్నాం.

**– అమలకంటి దివాణం, ఎన్ఎఒబి కాలనీ**

## శాశ్వత ఉపాధి కల్పించాలి



ఇచ్చిన మాట ప్రకారం నిర్వాసితులకు ఎన్ఎఒబిలో శాశ్వత ఉపాధి కల్పించాలి. అనుబంధ యూనిట్లలోనైనా ఉపాధి చూపించాలి. నష్టపోయిన కుటుంబాలకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారమిచ్చి న్యాయం చేయాలి. మేజర్ కుమార్తెలు, గంప మహిళలకు ప్యాకేజీ చెల్లించాలి.

**– లంకాడ మంగరాజు**
**ఎన్ఎఒబి నిర్వాసితుల సంక్షేమ సంఘం ప్రతినిధి**

**ప్రజాశక్తి–విశాఖపట్నం ప్రతినిధి**

విశాఖ జిల్లా ఎన్ఎఒబి భూ సేకరణలో రాంబిల్లి మండలం వేల్పుగొండపాలెం, ఎస్.రాయవరం మండలం రేవు వాతాడ, పిసినిగొట్టిపాలెం, దేవళ్లపాలెంలోని 407 మత్స్యకారులు, పేదలు, వృత్తిదారుల కుటుంబాలను రాంబిల్లి మండలంలోని జెడ్.చింతువ పంచాయతీ మన్యపు చింతువలోని ఎన్ఎబి కాలనీ, అచ్యుతాపురం సెజ్ కాలనీకి తరలించారు.

ఎన్ఎఒబిలో 350 మందికి ఉద్యోగాలు కల్పిస్తామనీ, అన్ని సౌకర్యాలతో కూడిన మోడల్‌కాలనీ నిర్మిస్తామనీ, పరిహారం పూర్తి స్థాయిలో చెల్లించి, పునరావాసం కల్పిస్తామని అప్పటి కలెక్టర్ ప్రవీణ్‌ప్రకాష్ నిర్వాసిత కుటుంబాలకు మాటిచ్చారు. రాతపూర్వక హామీకి తప్ప ఆ నోటి మాటకు విలువ లేదంటూ ప్రభుత్వమిప్పుడు కొట్టి పారేస్తోంది. ఈ పరిస్థితుల్లో ఎన్ఎఒబి మెయిన్‌గేట్ వద్ద నిర్వాసితులు ఈ నెల 3 నుంచి ఆందోళన చేపట్టారు. ఎన్ఎఒబి కాలనీలోని స్థలాన్ని చదును చేయకుండా నిర్వాసితులకు అప్పగించింది. ఇంటి నిర్మాణానికి కేవలం రూ.40 వేలు కేటాయించింది. ఈ డబ్బులు ఇంటి నిర్మాణానికీ సరిపోకపోవడంతో కొద్దిపాటి భూమి, ఇళ్లు, చెట్లు, చేమకొచ్చే పరిహారాన్నంతటినీ నిర్వాసితులు ఇంటికే ఖర్చు చేశారు. 2007లో ఎన్ఎఒబి కాలనీ వచ్చిన తరువాత ప్రారంభమైన నిర్వాసితుల కష్టాల ప్రస్థానం పదేళ్లవుతున్నా కొనసాగుతూనే ఉంది.

### ఇష్టమొచ్చినట్లు ఇళ్ల స్థలాలు కేటాయింపు

పునరావాస ప్రక్రియ సక్రమంగా లేకపోవడంతో నిర్వాసిత బాధితులు ఇప్పటికీ ఎమ్మార్వో, ఆర్‌డిఓ, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఇళ్ల స్థలాల కేటాయింపులోనూ పద్ధతి, జవాబుదారీతనం పాటించలేదు. జీవనాధారాలన్నింటినీ కోల్పోయి ఊరొదిలి వచ్చిన నిర్వాసితులకు తమ ఇష్టమొచ్చిన రీతిలో ఇళ్ల స్థలాలు కేటాయించింది.

407 నిర్వాసిత కటుంబాల్లో 370 కుటుంబాలకు ఎన్ఎఒబి కాలనీ, 37 కుటుంబాలకు అచ్యుతాపురం సెజ్ కాలనీలో స్థలాలు కేటాయించింది. కుటుంబ యజమానికి వలె మేజర్ సన్‌కు కూడా ఐదు సెంట్ల ఇంటి స్థలమివ్వాలన్న నిబంధన పాటించలేదు. ఎన్ఎఒబి కాలనీలో మేజర్‌సన్స్‌కు మూడు సెంట్లు చొప్పున స్థలం కేటాయిస్తే, అచ్యుతాపురం సెజ్‌కాలనీలో రెండున్నర సెంట్లు చొప్పున అప్పగించింది.




ఎన్ఎఒబి మెయిట్‌గేట్ వద్ద ధర్నా చేస్తున్న నిర్వాసితులు



ఎన్ఎఒబి మెయిట్‌గేట్ వద్ద ధర్నా చేస్తున్న నిర్వాసితులు

### గంప మహిళలకు అందని పరిహారం

2010 జులై 1 నాటికి 271 మందిని 18 ఏళ్లు నిండిన యువకులుగా అధికారులు గుర్తించారు. వీరిలో రూ.లక్ష 70 వేల చొప్పున 240 మందికి ప్యాకేజీ చెల్లించగా, మరో 31 మందికి రూ.లక్ష చొప్పున చెల్లించి ఊరుకున్నారు. మేజర్ సన్స్‌కు వర్తించే ప్యాకేజీ కుమార్తెలకు ఇంకా ఇవ్వలేదు. ప్యాకేజీ చెల్లింపులో తీవ్రమైన జాప్యం సహా చెల్లించిన డబ్బులు ఒకేసారి ఇవ్వకపోవడంతో కుటుంబ పోషణ కోసం ఇళ్ల స్థలాలను నిర్వాసితులు తనఖా పెట్టుకుంటున్నారు. పరిహారం చెల్లింపులో జరుగుతున్న జాప్యం వల్ల అవసరాలు కోసం వడ్డీలకు నిర్వాసితులు అప్పులు చేస్తుంటే... జాప్యానికి వడ్డీ చెల్లించకుండా దశలవారీగా పరిహారం చెల్లించి ప్రభుత్వం చేతులు దులుపుకుంటోంది. మహిళలకు చెల్లిస్తామన్న గంపల ప్యాకేజీ ఇవ్వలేదు.

### డి.పట్టా, సొసైటీ, గ్రామకంతం ఆస్తులపై స్పష్టత కరువు

గ్రామ కంతంలోని ఇళ్లకు అప్పటి విలువను బట్టి పరిహారం చెల్లించినా, గ్రామ కంతంలోని స్థలాల్లో ఉన్న చెట్లు, బావుల వంటి వాటికి పరిహారం నిర్వాసితులకు చెల్లించలేదు. ఇప్పటికీ ఈ స్థలాలు, వీటిలోవుండే చెట్లు, బావులకు ఎలాంటి పరిహారం అందిస్తారనే స్పష్టత అధికారులు ఇవ్వడంలేదు. దేవళ్లపాలెంలో 250 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఉప్పుగల్లీలు, రొయ్యలు చెరువులు సాగుచేసుకొని బతికిన 50 కుటుంబాలకు పరిహారం ఇప్పటికీ ఇవ్వలేదు. వివాదంలో ఉందన్న సాకుతో రేవు వాతాడలోని మత్స్యకార సొసైటీకి 25 ఎకరాలకు పరిహారం చెల్లించకుండా అధికారులు కాలం నెట్టుకొస్తున్నారు.

### ఊళ్లో లేరని..

రాంబిల్లి మండలం వేల్పుగొండపాలేనికి చెందిన లంకాడ రామారావుకు అధికారులు సర్వే చేసే నాటికి ఓటరు కార్డు మాత్రమే ఉంది. పనుల్లేని కాలంలో వలసవెళ్లి పనులున్న రోజుల్లో తిరిగి ఊరొస్తుండేవాడు. సర్వే నాటికి ఊర్లోలేడని, రేషన్‌కార్డులేదంటూ అతని రెండెకరాల జిరాయితీ భూమికి పరిహారం చెల్లించారు తప్ప గ్రామ కంతంలోని ఎకరా 75 సెంట్ల భూమికి, రేకుల షెడ్డు, నుయ్యి, కొబ్బరి చెట్లకు పరిహారం చెల్లించలేదు. ప్యాకేజీ, ఇంటి స్థలమివ్వలేదు. ఇలా పరిహారమందక బాధపడుతున్న నిర్వాసితులు 40 మంది ఉంటారని గ్రామస్థులు తెలిపారు.

### ఉపాధి కల్పనపై దృష్టిపెట్టాలి

ఎన్ఎఒబి నిర్వాసితుల న్యాయమైన డిమాండ్ల పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి. ప్రాజెక్టులొచ్చే ప్రాంతంలో మెరుగైన జీవన విధాముండాలని అనేక చట్టాలు చెబుతున్నాయి. నిర్వాసితుల విషయంలో అవేవీ ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదు. ఉపాధి కల్పన విషయంలో ప్రభుత్వాలు మొండితనం వీడాలి. చట్టప్రకారం ప్యాకేజీ వెంటనే అమలుచేయాలి. నిర్వాసిత కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పించాలి.

**– కె.లోకనాథం, సిపిఎం జిల్లా కార్యదర్శి**

---

## నెలాఖరు వరకూ మిర్చి కొనుగోళ్లు



గుంటూరు మిర్చి యార్డులో మిర్చిని పరిశీలిస్తున్న మంత్రి పుల్లారావు, తదితరులు

### మంత్రి పత్తిపాటి పుల్లారావు

**ప్రజాశక్తి–గుంటూరు**

మిర్చి రైతును ఆదుకోవటానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాయితీ పథకంలో భాగంగా ఈనెల 17 వరకూ 3,776 మంది రైతులకు రూ.8.68 కోట్లు అందించినట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి పత్తిపాటి పుల్లారావు అన్నారు. గురువారం మిర్చియార్డును మంత్రి నక్కా ఆనందబాబుతో కలిసి సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 2,41,440 క్వింటాళ్ల మిర్చికి సంబంధించి 14,507 మంది రైతులకు రాయితీ పథకం కింద రూ.36.22 కోట్లు చెల్లించాల్సి ఉండగా రూ.8.68 కోట్లు చెల్లించామని చెప్పారు. రైతుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని మిర్చి యార్డుకు సెలవులు కూడా రద్దు చేశామన్నారు. యార్డుకు ఎన్ని బస్తాలు వచ్చినా కొనుగోలు చేయాలని సూచించారు. యార్డుకు వచ్చే రైతులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. మూడేళ్లుగా నిలిచిన శనగల కొనుగోలు కూడా ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. మిర్చి కొనుగోళ్లు నిరంతరం జరిగే ప్రక్రియ అని అయితే ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా నెలాఖరు వరకూ కొనుగోళ్లు చేయాలని పేర్కొన్నారు. అప్పటి పరిస్థితిని బట్టి మిర్చి కొనుగోళ్లు కొనసాగించటంతోపాటు రాయితీ పథకాన్ని కూడా కొనసాగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## శ్రీకాకుళంలో ముగిసిన జనసేన టాలెంట్ సెర్చ్

**ప్రజాశక్తి– శ్రీకాకుళం సిటీ**

శ్రీకాకుళం నగరంలోని బాపూజీ కళామందిర్‌లో రెండు రోజులుగా నిర్వహించిన జనసేన... వక్త, రచయిత, విశ్లేషకుల ఎంపిక ప్రక్రియ గురువారంతో ముగిసింది. తొలిరోజు మాదిరిగానే రెండో రోజూ జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున యువత హాజరైంది. వక్తలుగా విధులు నిర్వహించేందుకు ఆసక్తి చూపిన వారికి రెండు నిమిషాల పాటు జిల్లాలోని పలు సమస్యలపై మాట్లాడించారు. వాగ్ధాటి, భాష, మాటల్లో స్పష్టతను అంచనా వేస్తూ వారికి బాగాలేదు, పర్వాలేదు, బాగుంది, చాలా బాగుంది అని రెండు నుంచి ఐదు స్టార్ రేటింగ్‌ను ఇచ్చారు. జనసేన ప్రతినిధులు వాటిని గోప్యంగా ఉంచారు. ఎంపికకు సంబంధించి సంబంధిత వ్యక్తులకు హైదరాబాద్ నుంచి ఎస్ఎంఎస్ ద్వారా పంపించనున్నట్లు జనసేన ఉపాధ్యక్షులు మహేశ్వర్‌రెడ్డి, మీడియా ఇన్‌ఛార్జి హరిప్రసాద్ తెలిపారు.

## మెడికల్ ఏజెన్సీపై దాడులు

**అనకాపల్లి టౌన్(విశాఖ) :** విశాఖ జిల్లా, అనకాపల్లి పట్టణంలోని ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్దనున్న ఎస్‌విఎస్‌ఎన్‌ఎల్ మెడికల్ ఏజెన్సీపై ఔషధ నియంత్రణ శాఖ అధికారులు గురువారం దాడిచేశారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు కల్యాణి, భూపేష్ ఆధ్వర్యంలో దాడి చేయగా, ఎంఆర్‌పి కంటే ఎక్కువ ధరకు మందులను విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఏజెన్సీపై కేసు నమోదు చేశారు.

## వెంకన్నను దర్శించుకున్న ప్రముఖులు

**ప్రజాశక్తి – తిరుమల**

తిరుమల శ్రీవారిని శాసన సభాపతి కోడెల శివప్రసాద్, కుటుంబ సమేతంగా మాజీ ప్రధాని దేవెగౌడ గురువారం దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లను చేశారు. రంగనాయక మండ పంలో ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయం వెలుపల కోడెల మీడియాతో మాట్లాడడానికి నిరాకరించారు.

**బహిరంగ ప్రకటన**

**స్టార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఛానల్స్ యొక్క వినియోగదారులకు తెలియజేయడమైనది ఏమనగా** (స్టార్ స్పోర్ట్స్ హెచ్‌డి1, స్టార్ స్పోర్ట్స్ హెచ్‌డి2, స్టార్ స్పోర్ట్స్ హెచ్‌డి3, స్టార్ స్పోర్ట్స్ హెచ్‌డి4, నాట్ జియో హెచ్‌డి, స్టార్ గోల్డ్ హెచ్‌డడి, లైఫ్ ఒకె హెచ్‌డి, స్టార్ స్పోర్ట్స్ సెలెక్ట్ హెచ్‌డి1, స్టార్ స్పోర్ట్స్ సెలెక్ట్ హెచ్‌డి2, స్టార్ వరల్డ్ హెచ్‌డి, ఏసియానెట్ హెచ్‌డి, స్టార్ మూవీస్ సెలెక్ట్ హెచ్‌డి, ఎఫ్ఎక్స్ హెచ్‌డి, స్టార్ మూవీస్ హెచ్‌డి, స్టార్ వరల్డ్ ప్రీమియర్ హెచ్‌డి, స్టార్ ప్లస్ హెచ్‌డి, స్టార్ మా హెచ్‌డి) (ఉమ్మడి "ఛానల్స్" గా పరిగణిస్తుంది) ఈ ఛానల్స్‌ను క్రింది కేబుల్ ఆపరేటర్లు ఎంచుకున్నారు **వీరు సబ్‌స్క్రిప్షన్ ఫీజు చెల్లించనందుకు 'స్టార్ ఇండియా ప్రైవేట్' లిమిటెడ్** వారు ఈ రోజు నుండి మూడు వారాల తరువాత ప్రసారాలు నిలిపివేయబడును.

| కేబుల్ ఆపరేటర్(ల) పేరు | చిరునామా | ప్రాంతాలు |
|---|---|---|
| అక్ట్ డిజిటల్ హోం ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ – హెచ్‌డి ఎ/సి | ఇ నం 43-09-141, 2వ అంతస్తు, శ్రీ గాయత్రి టవర్స్, టిఎస్ఎన్ కాలనీ, దొండపర్తి జంక్షన్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్–530016 | విశాఖపట్నం |

**అన్ని ప్రాంతాలలో సేవలు అందిస్తున్న ఆపరేటరు(లు) మరియు వారి ప్రాంచైజీలకు ఇది వర్తిస్తుంది.**

Star

***జారీ చేసిన వారు:***
***స్టార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్***
స్టార్ హైజ్, ఉర్మి ఎస్టేట్, 95, గణ్‌పత్‌రావు కదమ్ మార్గ్ లోయర్ పారెల్, ముంబాయి 400 013.

**వెలువడినది**

**వర్తమాన రాజకీయ పరిస్థితి**
2017 ఏప్రిల్ 18–19
కేంద్ర కమిటీ సమావేశంలో
ఆమోదించిన తీర్మానం
ప్రచురణ
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ




**ప్రజాశక్తి బుక్‌హౌస్**
డోరు నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్,
విజయవాడ – 2
ఫోన్ : 0866 – 2577533, 9490099057

**బ్రాంచీలు**
విశాఖపట్నం, కాకినాడ, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, కర్నూలు

PSBH
ప్రారంభం
ఏలూరులో
మే 19 సా॥ 5 గం॥ లకు
ప్రజాశక్తి బుక్‌హౌస్
సుందరయ్య గ్రంథాలయం, గమగలపేట, గంగానమ్మ గుడి ప్రక్కన, గాంధీనగర్, ఏలూరు-534 002. సెల్ : 8985450754

**LAURUS Labs**
Knowledge . Innovation . Excellence

**(CIN: L24239AP2005PLC047518)**

**Regd.Office:** Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam - 531 021, Andhra Pradesh, India.
**Corporate Office:** 2nd Floor, Serene Chambers, Road No. 7, Banjara Hills, Hyderabad - 500 034, Telangana, India.
Tel: +91 40 3980 4333 ; Fax: +91 040 3980 4320 ; E-mail: secretarial@lauruslabs.com; Website: www.lauruslabs.com

Extract of audited standalone financial results of Laurus Labs Limited for the quarter and year ended March 31, 2017 and consolidated financial results for the year ended March 31, 2017 prepared in compliance with Indian Accounting Standards

*(Rs. in millions)*

| SL. No. | Particulars | Standalone results | | | | | Consolidated results | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | Quarter ended | | | Year ended | | Year ended | |
| | | 31.03.2017 | 31.12.2016 | 31.03.2016 | 31.03.2017 | 31.03.2016 | 31.03.2017 | 31.03.2016 |
| | | (Audited) | (Unaudited) | (Unaudited) | (Audited) | (Audited) | (Audited) | (Audited) |
| 1 | Total Income from Operations | 4,735.19 | 5,049.85 | 4,911.56 | 19,183.17 | 18,080.50 | 19,315.49 | 18,109.86 |
| 2 | Net Profit for the period (before Tax, Exceptional and/or Extraordinary items) | 861.41 | 555.47 | 680.92 | 2,476.26 | 1,795.55 | 2,351.95 | 1,690.40 |
| 3 | Net Profit for the period before Tax (after Exceptional and/or Extraordinary items) | 861.41 | 555.47 | 680.92 | 2,476.26 | 1,795.55 | 2,351.95 | 1,690.40 |
| 4 | Net Profit for the period after Tax (after Exceptional and/or Extraordinary items) | 743.13 | 474.17 | 534.16 | 2,025.65 | 1,446.52 | 1,902.76 | 1,337.35 |
| 5 | Total Comprehensive Income for the period / year | 741.81 | 472.28 | 529.04 | 2,019.16 | 1,438.46 | 1,895.83 | 1,329.29 |
| 6 | Equity Share Capital | 1,057.56 | 1,057.56 | 157.67 | 1,057.56 | 157.67 | 1,057.56 | 157.67 |
| 7 | Reserves (excluding Revaluation Reserve) | - | - | - | 12,524.27 | 7,899.94 | 12,246.92 | 7,744.18 |
| 8 | Earnings Per Share (of Rs. 10/- each) | | | | | | | |
| | 1. Basic : Rs | 7.03 | 4.74 | 8.47 | 22.14 | 23.12 | 20.78 | 21.37 |
| | 2. Diluted : Rs | 6.99 | 4.72 | 5.40 | 20.00 | 14.70 | 18.79 | 13.59 |

Reconciliation between financial results as per previous GAAP and Ind AS for the quarter and year ended March 31, 2016: *(Rs. in millions)*

| Particulars | Standalone | | Consolidated |
|---|---|---|---|
| | Quarter ended March 31, 2016 | Year ended March 31, 2016 | Year ended March 31, 2016 |
| **Net profit under previous GAAP** | **541.42** | **1,416.16** | **1,306.99** |
| ***Adjustments:*** | | | |
| Valuation of forward contracts (Mark-to-market)/ Reversal of forward premium | (14.91) | 28.92 | 28.92 |
| Re-measurement loss on employee benefit defined benefit plans | 2.76 | 12.32 | 12.32 |
| Others | 0.68 | 3.39 | 3.39 |
| Deferred tax on temporary differences | 4.21 | (14.27) | (14.27) |
| **Net profit under Ind AS** | **534.16** | **1,446.52** | **1,337.35** |

Reconciliation of equity as per previous GAAP and Ind AS for the year ended March 31, 2016: *(Rs. in millions)*

| Particulars | Standalone | Consolidated |
|---|---|---|
| | Year ended March 31, 2016 | Year ended March 31, 2016 |
| **Equity reported under previous GAAP** | **7,850.15** | **7,694.39** |
| ***Adjustments:*** | | |
| Valuation of forward contracts (Mark-to-market)/ Reversal of forward premium | (19.87) | (19.87) |
| Derecognition of provision for proposed dividend | 59.39 | 59.39 |
| Deferred tax on temporary differences | 6.89 | 6.89 |
| Others | 3.38 | 3.38 |
| **Equity reported under Ind AS** | **7,899.94** | **7,744.18** |

**Notes:**

1. The above is an extract of the detailed format of Annual Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Annual Financial Results are available on the websites of the Stock Exchanges and the company namely www.bseindia.com, www.nseindia.com and www.lauruslabs.com
2. The audited results have been reviewed by the Audit Committee of the Board and approved by the Board of Directors of the Company at their respective meetings held on 18th May 2017.

By order of the Board
For **Laurus Labs Limited**

Place : Hyderabad
Date : May 18, 2017

**Dr. Satyanarayana Chava**
Whole Time Director & Chief Executive Officer